తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

శనివారం
30 ఆగస్టు 2025

పేజీలు : 10

Follow :

### వ్యవసాయ బోరుకు

## 60 రోజుల్లో విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి

**ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**వనపర్తి బ్యూరో ఆగస్టు 29 జనంసాక్షి**

రైతులు తమ బోరు బావులకు విద్యుత్ కనెక్షన్ తీసుకోడానికి విద్యుత్ శాఖకు నిబంధనల ప్రకారం డి.డి కట్టి దరఖాస్తు చేసుకుంటే చాలని, విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం మంత్రి వనపర్తి జిల్లా పానగల్ మండలం, చిన్నంబావి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. పానగల్ మండలం దావా జిపల్లి గ్రామంలో రూ. 196.83 లక్షల వ్యయంతో నిర్మించనున్న 33/11 కే.వి విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంఖుస్థాపన చేశారు. అదే గ్రామంలో బుచ్చమ్మ అనే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఇంటికి భూమి పూజ చేశారు. చిన్నంబావి మండలములో అయ్యవారి పల్లి గ్రామ పరిధిలో ఒక 33/11 కెవి సబ్ స్టేషన్ ను శంఖుస్థాపన చేశారు .చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామంలో శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ ప్రాంగణంలో రూ. ఒక కోటి వ్యయంతో దేవాలయ నిర్మాణం, పర్యాటక శాఖ నిధులు రూ. 3.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మల్టీలెవల్ కల్చరల్ ఆడిటోరియం పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ సైతం చేశారు. అయ్యవారి పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు. అనంతరం చిన్నంబావి మండల కేంద్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 23 మంది మహిళా లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు సి.యం. రిలీఫ్ ఫండ్ చెక్కులను సైతం అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ బోరు బావికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి విద్యుత్ శాఖ ద్వారా ట్రాన్స్ఫార్మర్, సరిపడ విద్యుత్ స్తంభాలు, కాసారాలు, ఇతర సామాగ్రిని కార్యాక్టర్లకు ఇచ్చి పని చేసినందుకు డబ్బులు కూడా మంజూరు చేయడం జరుగుతుందని కానీ క్షేత్ర స్థాయిలో చూస్తే రైతు స్తంభాలు, వైర్లు, ఇతర పనిముట్లు కొని స్తంబాలు సైతం మోస్తున్నాడని దిగ్భ్రతి వ్యక్తం చేశారు. చిన్నంబావి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా బోరు బావుల విద్యుత్ కనెక్షన్ లు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు అర్హులు ఉన్న వారికి మాత్రమే మంజూరు చేస్తామని, తప్పుడు నివేదికలు ఇచ్చిన కొంతమంది పంచాయతింసేక్రేటరి లు, వార్డు ఆఫీసర్ల పై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చిన్నంబావి మండల కేంద్రంలో కల్చరల్ భవన నిర్మాణానికి ఒక కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, విద్యుత్ శాఖ ఎస్. ఈ. రాజశేఖరం, డి. ఈ శ్రీనివాసులు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జల్, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, తహసిల్దార్ లు సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ గోవింద రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పుస్తకాలతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే

**మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు**

**విద్యార్థి జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలి**

**జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 29 (జనం సాక్షి)**

పుస్తకాలతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే, అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలని మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి అంబేద్కర్ గ్రౌండ్‌లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా క్రీడాభిమానులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ క్రీడా దినోత్సవాన్ని జెండా ఊపి, హాకీ పోటీలను ప్రారంభించారు.

జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథిగా మిగతా12లో

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

జిల్లాలో ఎరువులను అధిక ధరలకు విక్రయించినా..కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో 80 శాతం ఎరువుల విక్రయాలు సాఫీగా సాగాయని, మరో పక్షం రోజుల పాటు కొనసాగే 20 శాతం ఎరువుల విక్రయాలు కూడా అలాగే ఉండాలని ఆమె సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా ఎరువుల డీలర్లకు జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని అందరు ఆధీకృత డీలర్లు ఎరువులవ్యాపార లావాదేవీలు నిర్వహించుటలో వ్యవసాయ శాఖ సూచించిన నియమాలు/జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని ఆదేశించారు. లేని పక్షంలో సంబంధిత చట్టముల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, వ్యవసాయ శాఖ ఏవోలు ఏఈవోలు, జిల్లాకు చెందిన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 29 (జనం సాక్షి):**



భారీ వర్షాలు వరదల కారణంగా జిల్లాలో అన్ని చెరువులు నిండుకుండని తలపిస్తున్నాయని, వినాయక నిమజ్జనాల సమయంలో భక్తులు తస్మాత్ జాగ్రత్త అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం భారీ వర్షాలు వరదల కారణంగా కలెక్టర్ చెరువుల పరిస్థితిపై ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 2632 చెరువులు భారీ వర్షాల కారణంగా వరద నీటితో పూర్తిగా నిండిపోయి నిండుకుండ లాగా ఉన్నాయన్నారు. 26 చెరువులు కోతకు గురై నాయని ఇతర చెరువులు తూములు, హెడ్ వాల్వ్ దెబ్బతినే ప్రమాదాలు కనబడుతున్నాయన్నారు. వినాయక నిమజ్జన భక్తులు నిమజ్జన సమయంలో తప్పనిసరిగా పోలీస్, రెవెన్యూ మున్సిపాలిటీ , పంచాయితీ అధికారుల సూచనలు సలహాలు తప్పక పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

## గురుకులలో ఏసీబీ తనిఖీలు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా కేంద్రం సమీపంలోని సింగారం చౌరస్తాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కళాశాల దామరగిద్ద హాస్టల్ నందు ఏసీబీ బృందం 14 మంది తో అకస్మిక తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు పాఠశాల కళాశాల హాస్టల్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావుతో రికార్డులు తెప్పించుకుని, మౌలిక వసతులపై, తరగతి గదులు గురుకులల్లో మెనూ ప్రకారం భోజనాలపై తనిఖీ విద్యార్థుల రికార్డులు ఉపాధ్యాయుల రికార్డులు తదితర అంశాలపై ఆడిట్ నిర్వహిస్తున్నారు. అనంతరం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఏసీబీ డిఎస్పి బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో అకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడుతూ మీకు మెనూ ప్రకారంగా భోజనం, స్నాక్స్, అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మెనూ ప్రకారంగా మాకు అందుతున్నాయని విద్యార్థులు తెలిపారు. గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు స్టోర్ రూమ్ రికార్డ్స్ విద్యార్థులకు తరగతి గదులు. విద్యార్థులకు బాత్రూమ్స్ విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనాలు తనిఖీ నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు కళాశాల కు సంబంధించిన ప్రతి ఒక్క రికార్డును తనిఖీ చేయడం జరిగిందని వారు అన్నారు. తెలం గాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశా లలో ఏలాంటి సమస్యలు ఉన్న వాటిపై నివేది క తయారుచేసి పై అధికారుల కు పంపు తామని వారు అన్నారు. ఈ సందర్భంలో ఉమ్మడి జిల్లా ఎసిబి డిఎస్పి బాలకృష్ణ, సిఐలు ఎస్.కె జిలాని, లింగస్వామి ఆడిట్ అధికారి వెంకట్ రాములు శాంట్ ఇన్స్పెక్టర్ ఆర్ఐ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి అండగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**ఉర్కొండ ఆగస్టు 29, ( జనం సాక్షి)**

మండలంలోని ఇప్పపహడ్ గ్రామానికి చెందిన దుబ్బ భాస్కర్ అనారోగ్య ంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బిజెపి కార్యకర్తల ద్వారా తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణ సహాయంగా 5000 రూపాయలు బిజెపి కార్యకర్తల ద్వారా ఆర్థిక సహాయం అందించారు. - కార్యక్రమంలో బిజేపీ గ్రామ అధ్యక్షుడు రాములు, సివియర్ బిజెపి నాయకులు, యన్.సుందర్ రెడ్డి, కానుగుల బుచ్చయ్య, దుబ్బ రాములు, కోండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో మాజీ మంత్రి



**శ్రీరంగాపూర్ ఆగస్టు 29 జనం సాక్షి**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని జానంపేట గ్రామంలో గుంటి వేణుగోపాల్ రిపోర్టర్ గారి మాతృమూర్తి దశదినకర్మలో మాజీ మంత్రి సింగిరెడి& నిరంజన్ రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూల సమర్పించి నివాళులర్పించారు. వేణుగోపాల్ గారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ టిఆర్ఎస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యుల వెంట శ్రీరంగాపూర్ టిఆర్ఎస్ నాయకులు పృథ్వీరాజ్,శివసాగర్, వెంకటేశ్వర్ రెడ్డి, పెబ్బేరుమండల అధ్యక్షుడు వనం రాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గణపతికి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రత్యేక పూజలు



**నాగర్ కర్నూల్, ఆగస్టు 29(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ లో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపయ్య వద్ద స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప దేవాలయ ప్రధాన అర్చకులు విజయ్ శాస్త్రి పూజారి చే వివేకానంద యూత్ సభ్యులు కాలనీ వాసులు అందరూ పూజలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, వివేకనంద యూత్ సభ్యులు 25వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా యూత్ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందించారు.



# పేటలో ఘనంగా భగవాన్ బలరామ జయంతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**

రైతుల సంక్షేమం కోసం ఆరాటపడిన భగవాన్ బలరాముడు నీ రైతులు ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ,భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంభగవాన్ బలరామ జయం తి వేడుకలను నారాయణ పేట జిల్లా కేంద్రంలో భారతీ య కిసాన్ సంఘ్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ,భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఆనాడే భగవాన్ బలరా ముడు రైతుల పక్షాన నిలిచి అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. మహనీయుల అడుగుజాడల్లో నడవాలని కోరారు. అంతకుముందు వారిని నిర్వాహకులు శాలు



వలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమం లో భారతీయ కిసాన్ సంఘ్ పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకోబా, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రభు మిస్కిన్, ఉపాధ్యక్షులు శరణయ్య, బాలప్ప, విశ్వనాథ్ రెడ్డి, రంగారెడ్డి, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, సల్ల వెంకటేష్, వై.సంతోష్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, శివరాజ్, కృష్ణయాదవ్, నాగురావు, అశోక్, చామకూర నగేష్, నర్సింహ, రాజప్ప గౌడ్, అధిక సంఖ్యలో రైతులు, కిసాన్ సంఘ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం

**ఊర్కొండ ఆగస్టు 29, (జనం సాక్షి) :** మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన వాటం సురేష్ కు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాధిత కుటుంబానికి అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ తో పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని ప్రజా ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాటం రాఘవేందర్ ,మక్తలచంద్రశేఖర్ గౌడ్ ,తాడెం ఆంజనేయులు, వాటం శివకోటి, కాటమోని కృష్ణయ్య ,ముత్యాలు గౌడ్ ,ప్రవీణ్ చారి ,తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ ను రద్దు పరచండి

**పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గోపాల్**



**రేవల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయుల, ఉద్యోగస్తులకు ఆశనిపాతంగా మారినటువంటి సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) ను పూర్తిగా రద్దు పరచి దాన్ని స్థానంలో పాత విధానమైన ఓ పీ ఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్) ను పునరుద్ధరించాలని, పీఆర్టీయూ - టీ ఎస్ మండల శాఖ అధ్యక్షులు గోపాల్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మాహ ధర్నా పోస్టర్ ను రేవల్లి మండల కేంద్రంలో మండల విద్యాధికారి బాల్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ లు ఆవిష్కరణ చేశారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ ప్రజా ప్రభుత్వం, తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందు పరిచిన విధంగా ఖచ్చితంగా సీపీఎస్ పూర్తిగా రద్దు పరచి ఓపీఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న నిర్వహించే సీపీఎస్ రద్దు కోరుతూ చెప్పట్టే మహాధర్నాను సిపిఎస్ ప్రతి ఉద్యోగి విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. సంఘాలకు అతీతంగా సిపిఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# ఎస్పి కార్యాలయంలో అన్నదానం



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర శుక్రవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం విగ్రహం దగ్గర పోలీసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరి ధిలో పటిష్ట బందోబస్తు ఏర్పా టు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఏక్కడ ఎలాంటి సమస్యలున్న వెంట నే సంబంధిత పోలీసులకు లేదా డయల్100 కి, 24/7 పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670399కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, సిఐ శివ శంకర్,ఆ ర్ఐ నరసింహ, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్,ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్,ఎస్ బి,డిపిఓ స్టాఫ్, హెూం గర్డ్స్ సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కాలనీలో వినాయక మండపం వద్ద మహిళలు అన్నదానం

**- 250 మందికి పైగా భక్తులు హాజరు**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 29(జనం సాక్షి):**

మహిళలంతా కలిసి పరస్పర సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహబూబ్ నగర్ పట్టణం శేషాద్రి గుట్ట భగత్ సింగ్ కాలనీలో శుక్రవారం మహిళలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# పంట నష్ట పోయిన రైతులను ఆదుకుంటాం

**- ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్ ఆగస్టు 29 (జనం సాక్షి)**
భారీ వర్షాల కారణంగా పంట నష్ట పోయిన రైతులకు ఆదుకుంటామని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. నాగల్ గిద్ద మండలంలోని ఏస్గి, కమలాపూర్ చెరువులను, గౌడ్ గామ్ జన్వాడ, ఔదాత్ పూర్, కారముంగి మంజీరా నది ప్రవాహాన్ని శుక్రవారం పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.. కొద్దిరోజుల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక చోట్ల చిన్న కుంటలు, చెరువు కట్టలు తెగి చాలాచోట్ల వంట నష్టం, ఆస్తి నష్టం ఇల్లు కూలిపోవడం నష్టం జరిగిందని వెంటనే ప్రభుత్వం నుండి సహాయక చర్యలు అందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మండలంలోని కమలాపూర్ చెరువును పరిశీలించారు. చెరువు రెండు వైపులా పెద్ద పెద్ద చెట్లు మొలిచి చెరువును సందర్శించడానికి వచ్చిన సందర్శకులకు పిచ్చి మొక్కలు వలన ఎంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గత బీఆర్ఎస్ ఉప ఎన్నికల సమయంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కమలాపురం చెరువుకు వచ్చి మినీ ట్యాంక్ చేస్తామని మాయమాటలు చెప్పి ప్రజల ఓట్లు దండుకొని మళ్ళీ ఇటువైపు కూడా కన్నీటిని చూడడం లేదన్నారు. కనీసం బుష్ కటింగ్, జంగల్ కటింగ్ కూడా చేయకుండా వాటిపై బూష్ కటింగ్ చేసినట్లు బిల్లుల బిల్లులు స్వాహా చేశారన్నారు. వినాయక నిమజ్జనానికి కమలాపురం చెరువుకు వస్తారు కాబట్టి వీటిని వీలైన త్వరగా చెట్లను నరికి నిమజ్జనానికి వచ్చే యువకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం నారాయణఖేడ్ పట్టణంలోని తాసిల్ గ్రౌండ్‌లో గల గ్రంథాలయాన్ని సందర్శించి చదువుకోడానికి వచ్చిన విద్యార్థులకు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయాలేదాఅని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని నూతన ఫైర్ స్టేషన్ ఎదుట నూతన ఇసుజ్ ఫైర్ అండ్ రెస్క్యూ వాహనం, అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టి..

# భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలి

**- మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ**




**వనపర్తి బ్యూరో, ఆగస్టు 29 జనం సాక్షి**
బాల్య వివాహాల నిర్మూలనకు తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించి తమ పిల్లల భవిష్యత్తుకు తోడ్పాటు ఇవ్వాలని మహిళా సాధికార శాఖ కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద మందడి మండలంలోని దొడగుంటపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం సెక్టార్ మీటింగులో పాల్గొని అంగన్వాడీ టీచర్స్‌కు ఆర్థిక అక్షరాస్యత, బాల్య వివాహాలపై అవగాహన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఆడ పిల్లలను చదివించాలని, ఆడపిల్లల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సుకన్య సమృద్ధి యోజన, ముద్ర, పిఎంకెవిపై, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, పీఎం సురక్ష బీమా యోజన ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ సుధ, అంగన్వాడి యూనియన్ పెద్ద మందడి మండల అధ్యక్షులు నారాయణమ్మ, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



# బోధన అభ్యసన సామాగ్రితో బోధించాలి

**- రేవల్లి మండల విద్యాధికారి బాల్ రెడ్డి**

**రేవల్లి, జనంసాక్షి:** రేవల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి బోధనాభ్యాస సామాగ్రితో విద్యార్థులకు అర్థవంతంగా బోధన చేయాలంటే బోధన అభ్యసన సామాగ్రిని ఉపయోగించాలని మండల విద్యాధికారి ఎం. బాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం రేవల్లి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కలిసి మండల కేంద్రంలో నిర్వహించిన టిఎల్ఎం మేళాను ఆయన ఎస్ ఐ రజిత, నాయకులు పర్వతాలు, రఘు యాదవ్, ఎంపీడీఓ నర్సింహా రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రేవల్లి మండల ఎస్సై రజిత మాట్లాడుతూ ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన అభ్యసన సామాగ్రి (టీ ఎల్ ఎం) అద్భుతంగా ఉన్నాయని, వాటిని విద్యార్థులకు బోధిస్తున్న సమయంలో ఉపయోగిస్తే విద్యార్థులకు అర్థవంతమైన బోధన అర్థం అవుతుందని ఆమె అన్నారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలో టీ ఎల్ ఎం తో బోధనతో విద్యార్థులలో సృజనాత్మకత, ఆలోచన శక్తిని పెంపొందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు యాదవ్, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, రేవల్లి మండల ఎంఈఓ బాల్ రెడ్డి, ఎస్ఐ రజిత, ఎంపీడీవో నరసింహారెడ్డి, రేవల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## డ్రాఫ్ట్ ఓటరు తుది జాబితాపై సమావేశం

**రేవల్లి ఆగస్టు 29 జనం సాక్షి**
రేవల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రేపు డ్రాఫ్ట్ ఓటరు తుది జాబితా పై ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు రేవల్లి మండల ఎంపీడీవో నరసింహారెడ్డి తెలిపారు. గ్రామాలలోని ఆయా పోలింగ్ కేంద్రాలలో అభ్యంతరాలు, ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే సవరణ చేసుకోవచ్చని అన్నారు. కాబట్టి మండలంలోని అన్ని రాజకీయ నాయకులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.



## అర్హులకు అన్యాయం జరగనివ్వం..

**- కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, ఆగస్టు 29 (జనంసాక్షి):** నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో అనర్హులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండనివ్వమని, అర్హులైన వారెవరికీ అన్యాయం జరగనివ్వమని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూం ఇళ్లను అమ్ముకున్నారని, అయితే తాము మాత్రం ప్రతి ఇల్లు కూడా అర్హులకే దక్కేలా చూస్తామని పేర్కొన్నారు. శుక్రవారం జడ్చర్ల కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. జడ్చర్లలో వంద పడకల ఆసుపత్రిని నీవే కదా నాలాలో కట్టించింది.. పైగా అందులో వైద్య సిబ్బంది లేదని అంటున్నావు.. మరి ఆసుపత్రిని ప్రారంభించే ముందు అందులో వైద్య సిబ్బంది కొరత ఉందని నీకు గుర్తు లేదా అని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రశ్నించారు. కార్యక్రమంలో తహసిల్దార్ నర్సింగ్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**- తాసిల్దార్ ప్రమీల**



**ఉప్పునుంతల జనం సాక్షి :** జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన లబ్ధిదారులు ఉపయోగించుకోవాలని ఉప్పునుంతల తాసిల్దార్ ప్రమీల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకానికి అర్హులైన లబ్దిదారులు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్యల మరణించి ఉండాలని కుటుంబాన్ని పోషించే మహిళా కుటుంబానికి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా ఎన్ ఎఫ్ బి ఎస్ 20000 రూపాయలు అందిస్తున్నట్లు వారు తెలిపారు.లబ్దిదారులు మీ సేవలో దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని ప్రతి జిరాక్స్ సెంటర్లో దరఖాస్తు పత్రం లభిస్తుందని వారు తెలిపారు అర్హులైన లబ్దిదారులు మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు ప్రతి ఒక్కరు అవకాశాన్ని సదినియం చేసుకోగలరని వారు కోరారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు : తహసిల్దార్

**రేవల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి)**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని రేవల్లి మండల తహసిల్దార్ లక్ష్మీదేవి తెలిపారు. రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి ఖాళీ స్థలాలతోపాటు, వారి ఇంటి పరిస్థితులను తహసిల్దార్ లక్ష్మీదేవి పరిశీలించారు. అర్హులైన వారి తుది జాబితాను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీదేవి, గ్రామ కార్యదర్శి రమేష్, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు జి. నరసింహా, యాదయ్య, తిరుపతయ్య, కృష్ణయ్య, సుల్తాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి : బిజెపి

**ఉప్పునుంతల జనం సాక్షి :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పునుంతల తాసిల్దార్ ప్రమీలకు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి ప్రబారి మండికారి బాలాజీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని మండలంలోని పలు గ్రామాల్లో వాగులు ప్రవహించి వర్షాల కారణంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని, వంతెనలు నిర్మించి రాకపోకలు సక్రమంగా సాగేలా చూడాలని, అలాగే ఎరువుల కొరత లేకుండా ముఖ్యంగా యూరియాను సరఫరా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి అఖిల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మొగిలి అంజి, మొగిలి చందు ,బిజెపి నాయకులు సురేందర్ రెడ్డి, కొండల్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**ఉప్పునుంతల జనం సాక్షి :** సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతలలో అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణకు పిఆర్టియు నేతలు వినతి పత్రం అందజేశారు. పిఆర్టియు జిల్లా అధ్యక్షులు బిచ్చ్యా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న సిపిఎస్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, రాష్ట్ర కార్యదర్శి అజ్మతుల్లా, రాష్ట్ర రాష్ట్ర బాధ్యులు రాములు నాయక్ ఉప్పునుంతల మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమీర్ పాష, సంఘ సభ్యులు లక్ష్మణ్ గోపి శ్యామల గౌరి కల్పన రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించాలి...మాతృ భాషను పరిరక్షించాలి

**- బిఎంఈఓ మురళీధర్ రెడ్డి**

**మాగనూరు (జనం సాక్షి)**

క్రీడలను ప్రోత్సహించాలని,మాతృ భాష తెలుగును పరిరక్షించాలని మాగనూర్ మండల విద్యాధికారి మురళీధర్ రెడ్డి అన్నారు. మా గనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం తెలుగు భాష దినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు అభినందన సభ నిర్వహించి సత్కరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల క్రీడాకారుల కోసం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె నరసింహారెడ్డి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి స్వచ్ఛందంగా క్రీడ సామాగ్రి నీ అందజేశారు. ఎంఈఓ మురళీధర్ రెడ్డి క్రీడల ప్రాముఖ్యతను తెలుపుతూ పాఠశాల పిడి ని మరియు గాదె నరసింహారెడ్డి ని ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితా షెడ్యూల్‌పై జిల్లా కలెక్టర్ సమావేశం

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 29(జనం సాక్షి):** ఓటర్ల జాబితా షెడ్యూల్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి కలెక్టరేట్ వి.సి.కాన్ఫరెన్స్ హాల్ సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయనైనది, వార్డుల వారీగా, గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా షెడ్యూల్‌పై అవగాహన కల్పించారు. మండల స్థాయిలో నేడు 30.08.225న వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. గురువారం (28.8.25)న ముసా యిదా వార్డ్ వారిగా ఓటర్లు జాబితా జాబితా గ్రామ పంచాయతీలు,మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రచురించడం జరిగినదని, అట్టి జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉన్నచో ఆగస్టు 28 నుండి ఆగస్టు 30 వ తేదీ సాయంత్రం లోగా ఎం.పి.డి. ఓ కార్యాలయం లో లిఖిత పూర్వకంగా అభ్యంతరాలను తెలపాలని,



అభ్యంతరాలను స్వీకరించిన ఎంపీడీవో లు పరిశీలించి తగు సవరణలు చేసి తుది జాబితా ప్రచురణ జై జిల్లా పంచాయితీ అధికారికి సమర్పించాలని, అలాగే పోలింగ్ స్టేషన్ల జాబితా జిల్లా కలెక్టర్ కు ఆమోదం కొరకు సమర్పించాలని ఆన్నారు. సెప్టెంబర్ 2 న (తేది 02.09.225) వార్డ్ వారీగా తుది ఫోటో ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.పి.ఓ పార్థ సారథి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాబోధనలో కొత్త మార్గం చూపుతున్న ఐసిఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 29(జనం సాక్షి):** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో ఐసిఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్ సహకారంతో ఐక్యూఏసి వారు నిర్వహిస్తున్న 21వ శతాబ్దపు ఆవిష్కరణల ద్వారా విద్యా బోధనలో మార్పులపై ఫ్యాకల్టీ నాలెడ్జ్ షేరింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి పీజీ కళాశాల ప్రిన్సిపాల్ పాలమూరు యూనివర్సిటీ మాట్లాడుతూ విద్యా ద్వారానే సమాజంలో ఏదైనా మార్పు తీసుకు రాగలుగుతాం కాబట్టి విద్యను అందించే ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను సంస్కరించినప్పుడు విద్యార్థుల్లో సృజనాత్మకతను సృష్టించి వారి ఆలోచన విధానంలో మార్పు తీసుకు వచ్చినట్లయితే సమాజం లో మార్పు అలాగే దేశం అభివృద్ధి చెందుతుంది అంటూ 21వ శతాబ్దపు ఆవిష్కరణల ద్వారా అధ్యాపకులను మేల్కొల్పుతూ విద్యకు కొత్త మార్గం చూపుతున్న ఐబీఎస్ వారిని అభినందించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 21వ శతాబ్దపు గ్లోబలైజేషన్, టెక్నాలజీ పరంగా విద్యా వ్యవస్థలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా బోధనా పద్ధతుల్లో మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉందంటూ ఒకప్పుడు విద్యార్థుల్లో బట్టీపట్టే విధానం ఉండేది మనం పుస్తకాల్లో ఉన్నది మాత్రమే అందించే వాళ్ళం టీచర్ ఏది చెబితే అదే వినేవారు కానీ ఇప్పుడు మనం చెప్పిన దానికంటే ఎక్కువ విద్యార్థి టెక్నాలజీ ద్వారా నేర్చుకుంటున్నాడు కనుక మనం కూడా నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా తయారు కావాలని బోధనా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా విచ్చేసినటువంటి డాక్టర్ పి భాను శిరీష అసోసియేట్ ప్రొఫెసర్ గారు మాట్లాడుతూ విద్యా బోధన అభ్యసనలో పాటించాల్సిన టెక్నాలజీని ఏ విధంగా పెంపొందించుకోవాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏఐ టూల్స్ ను ప్రాక్టికల్గా ఆపరేట్ చేస్తూ ఆధ్యాపకుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, ఐ.క్యూ. ఏ.సి.కో ఆర్డినేటర్ డాక్టర్ జె. శ్రీదేవి, ఐ.బి.ఎస్. డిప్యూటి మేనేజర్. సురేష్ తాకసి, సీనియర్ మేనేజర్. జి.రామ్ నర్సింహ్మారెడ్డి, ఉషాలక్ష్మి, మధుసూధన్ శర్మ, డాక్టర్. హరిబాబు, డాక్టర్. లక్ష్మి నరసింహ్మారావు, వాసంతి, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి

**- తాసిల్దార్‌కు బీసీ ఐక్యవేదిక నాయకుల వినతి**

**మక్తల్, ఆగస్టు 29 (జనంసాక్షి)**

పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం సంగంబండ రోడ్డుకు వెళ్లే దారికి ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ పోలీసును నియమించాలని బీసీ ఐక్యవేదిక నాయకులు అన్నారు. ఈ సందర్భంగా బీసీఐక్యవేదిక నాయకులు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మక్తల్ మున్సిపాలిటీలోని సంగంబండ రోడ్డులో ప్రవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంతేకాకుండా పొలిటికల్ లీడర్స్, వసతి గృహాలు కూడా అదే రోడ్డుకు ఉండడం, పడమటి ఆంజనేయస్వామి దేవాలయానికి వచ్చే భక్తులు సంగంబండ రోడ్ లో నిరంతరం వందలాది వాహనాలు. అనునిత్యం తిరుగుతూనే ఉంటాయి. విద్యార్థులు, స్కూళ్లకు వెళ్లే సమయంలో, స్కూలు వదిలినప్పుడు తిరిగి సాయంత్రం ఐదు గంటల సమయంలో స్కూల్ బస్సులు వీటితోపాటు మక్తల్ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు వారి వ్యక్తిగత అవసరాలకు సంగం బండ రోడ్డులో ఎక్కువగా తిరుగుతూనే ఉంటారు. పడమటి ఆంజనేయస్వామి దేవాలయం ముందు హైవే రోడ్డుకు ట్రాఫిక్ జామ్ అయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున. మక్తల్ తాహసిల్దార్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మక్తల్ సంగంబండ రోడ్డుకు వెళ్లేదారికి పడమటి ఆంజనేయ స్వామిదేవాలయం ముందల హైవే రోడ్డుకు ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి



ప్రమాదాలను నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి వి. రవికుమార్, మక్తల్ నియోజకవర్గ యువత అధ్యక్షులు అశోక్ గౌడ్, తిరుమలేష్, సంతోష్, శేఖర్, ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

# పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా

**తిరుమలనాథ స్వామి గుడికి కోటి రూపాయలతో పునర్నిర్మాణం**
**రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**







**చిన్నంబావి ఆగస్టు 29 జనం సాక్షి**
వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లో తాను పుట్టి పెరిగిన ఊరికి మంచి వైభవం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో పెద్ద దగడ గ్రామ పంచాయతీ లోని పురాతన దేవాలయం శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ నిర్మాణానికి రూ. ఒక కోటి, మల్టీలేవల్ కల్చరల్ ఆడిటోరియం నిర్మాణానికి రూ. 3.00 కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మంత్రి వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వంత గ్రామం అయిన పెద్ద దగడలో పురాతన రాజుల కాలం నాటి శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ అభివృద్ధికి 4.00 కోట్లు మంజూరు చేసిన ఉత్తర్వు కాపీలను దేవాలయ కమిటీకి అప్పగించారు. గ్రామంలో వివాహాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు మల్టీలేవల్ కల్చరల్ ఆడిటోరియం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నెలరోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి ఆరు నెలల నుంచి తోమ్మిది నెలలో ప్రారంభోత్సవం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే కొల్లాపూర్ నియోజకవర్గంలో రోడ్లు బాగు చేయించడం, డబుల్ రోడ్లు వేయడానికి రూ.200 కోట్లు మంజూరు చేయించుకోవడం జరిగిందని, అందులో భాగంగ చిన్నంబావి మండలం లో చిన్నంబావి నుండి చెల్లెపాడు కు 40 కోట్లతో డబుల్ రోడ్డు, పెద్ద దగడ నుండి బెక్కెం మీదుగా వెలగొండకు 27 కోట్లతో డబల్ రోడ్డు సైతం అన్ని రోడ్లు వేయించడం జరుగుతుందని తెలియజేశారు. అంతకు ముందు మంత్రి స్వామి వారిని దర్శించుకోగా దేవాలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు రాని వారికి ప్రత్యేకంగా అదనంగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయించుకొని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ బోరు బావికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి విద్యుత్ శాఖ ద్వారా ట్రాన్స్ఫార్మర్, సరిపడ విద్యుత్ స్తంభాలు, కాసారాలు, ఇతర సామాగ్రిని కార్వాక్టర్లకు ఇచ్చి పని చేసినందుకు డబ్బులు కూడా మంజూరు చేయడం జరుగుతుందని కానీ క్షేత్ర స్థాయిలో చూస్తే రైతు స్తంభాలు, వైర్లు, ఇతర పనిముట్లు కొని స్తంబాలు సైతం మోస్తున్నాడని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యుత్ కాంట్రాక్టర్లకు పని తక్కువ లాభం ఎక్కువ ఆర్జిస్తున్నారని అందుకే కాంట్రాక్టు కొరకు పోటీ పెరిగిపోతున్నారు. ఇక నుండి ఇలా జరగడానికి వీలు లేదని, రైతు డి.డి కట్టి దరఖాస్తు చేసుకుంటే నిర్ణిత గడువు 60 రోజుల్లో ట్రాన్స్ఫార్మర్ బిగించి కనెక్షన్ ఇచ్చే బాధ్యత విద్యుత్ శాఖదే అని కరాఖండిగా తేల్చిచెప్పారు. ఇప్పుడు శంకుస్థాపనలు చేస్తున్న 33/11 కెవి సబ్ స్టేషన్ లు సకాలంలో పూర్తి చేసి రైతులకు ట్రాన్స్ఫార్మర్ లు బిగించి విద్యుత్ కనెక్షన్ లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్.ఈ ను ఆదేశించారు. చిన్నంబావి మండలంలో 23 మంది మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి మిషన్లు ఇవ్వటమే కాకుండా నైపుణ్య శిక్షణ ఇచ్చి ఆర్డర్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, విద్యుత్ శాఖ ఎస్. ఈ. రాజశేఖరం, డి. ఈ శ్రీనివాసులు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జల్, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ, రామచంద్రారెడ్డి, కృష్ణ ప్రసాద్ యాదవ్, కొత్త కళ్యాణ్ కుమార్, మందడి చిదంబ రెడ్డి, బీచుపల్లి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, సురేందర్ సింగ్, వెంకటేష్, రజిని, మందడి కృష్ణ, రామస్వామి, కిరణ్ కుమార్ గౌడ్, యుగేందర్ గౌడ్, వడ్డేమాన్ బిచ్చన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో సేవ భావంతో పనిచేయాలి



**- టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**సదాశివపేట ఆగస్టు 29 (జనం సాక్షి)**
పవిత్రమైన దేవాలయంలో సేవ భావంతో పనిచేయాలని టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు.పట్టణ పరిధిలోని శ్రీ ఈశ్వర మార్కండేయ దేవాల యం పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా నియమితులైన చైర్మన్, పాలకమండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిం చారు. అంతకుముందు టిజిఐఐసి చైర్మన్ ఆలయంలో ఈశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్మల జగ్గారెడ్డికు ఆలయ పూజారిలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ దేవాల యాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పవిత్రమైన ఆల యంలో సేవ చేసే అదృష్టం లభించిన ట్రస్ట్ కమిటీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు బాగా పనిచేసే మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆమె ఆకాంక్షిం చారు. ఈశ్వర మార్కండేయ దేవాలయానికి ఎంతో పేరుందని, ఈ దేవాలయానికి వచ్చే భక్తులకు ఏ లోటు లేకుండా చూసుకోవాలని అన్నారు. స్వార్థ బుద్ధితో దేవాలయాల్లో పనిచేయకూడదని, అలాంటి వారిని దేవుడు శిక్షిస్తాడని ఆమె అన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన కమిటీ చేత ఆలయ ఈవో ప్రమాణం చేయించారు. కాగా నూతన కమిటీ చైర్మన్ గా వెంకన్న బాబు (లడ్డు), కమిటీ సభ్యులుగా పి మాణిక్యం, ఎం రామకృష్ణ, కె హరికృష్ణ, ఎం అనితలను నియమించారు. నిరంతరం భక్తులకు అందు బాటులో ఉంటూ వారికి ఎటువంటి సమస్యలు కలగకుండా చర్యలు తీసుకుం టూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన ఆలయ చైర్మన్ వెంకన్న బాబు (లడ్డు)అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో రామారావు, సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభుగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు పిల్లోడి విశ్వనాథం, పులిమామిడి రాజు, పట్లూరి నాగరాజ్ గౌడ్, గుండు రవి, శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు,నాయకులు కోడూరి శరత్, ఆశి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,తుకారాం, బిట్ల ప్రేమ్ కుమార్,వీరన్న, షెజ్జీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాయి గణేష్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు

**సదాశివపేట ఆగస్టు 29(జనం సాక్షి)**
సదాశివపేట పట్టణంలో శుక్రవారం శ్రీ సాయి గణేష్ షాపింగ్ మాల్ ను మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం షాపింగ్ మాల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ కుటుంబ సభ్యులు జీర్లపల్లి ఎంకన్న, జీర్లపల్లి సంజయ్ గుప్తా, జీలపల్లి అజయ్ గుప్తా, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, మెదక్ అసెంబ్లీ కన్వీనర్ కోవూరి సంగమేశ్వర్, బిజెపి రాష్ట్ర నాయకులు తోట చంద్రశేఖర్, రాజేశ్వరరావు దేశ్పాండే,విష్ణువర్ధన్ రెడ్డి, కొండాపూర్ జగన్, రాములు,పట్టణ నాయకులు శ్రీనివాస్,శివ లింగం,శ్రీశైలం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల నామినేషన్లు స్వీకరణ

**- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధికారి శ్రీనివాస్**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 29 (జనం సాక్షి)**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,జోగులాంబ గద్వాల జిల్లా బ్రాంచ్ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ ఎన్నికల అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 15 జిల్లా మేనేజింగ్ కమిటీ స్థానాలకు గాను 14 నామినేషన్లు స్వీకరించబడ్డాయన్నారు. నామినేషన్లు సమర్పించిన అభ్యర్థుల కె.మోహన్ రావు, జి.రమేష్, లక్ష్మీనారాయణ గౌడ్, బండారి పాల్ సుధాకర్, యం డి. బాహర్, ఎస్.అక్బర్ భాష, కె..గంగాధర్ గౌడ్, అయ్యపు రెడ్డి, అప్సర్ పాషా,ధనలక్ష్మి, పి. జయ రామయ్య,యం .సి. నల్లారెడ్డి,వి. రవికుమార్, కె.శ్రీహరి నామినేషన్లు దాహాలు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఐదు నెలలగా జీతాలు లేక పూట గడవడం లేక కష్టంగా మారింది

**- మాజీ ఎమ్మెల్యే, సంపత్ కుమార్ కి వినతిపత్రం అందజేత**

**మానవపాడు, ఆగస్టు 29 (జనం సాక్షి)**



ఐదు నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్న అలంపూర్ మున్సిపల్ కార్మికులు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి ఎస్ ఏ సంపత్ కుమార్ ను కలిసి తమ సమస్యను వివరించారు. శుక్రవారం అలంపూర్ లోని జోగులాంబ ఆలయాలను దర్శించడానికి వచ్చిన సంపత్ కుమార్ కు తమ దుస్థితిని తెలియజేశారు. పూట గడవడమే కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన సంపత్ కుమార్ కలెక్టర్ తో మాట్లాడి, జీతాలు అందేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు.

## జాతీయ క్రీడా దినోత్సవం.. పీఈటీకి సన్మానం

**రాజాపూర్, ఆగస్టు 29(జనంసాక్షి) :** రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటమ్మ ను శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఇబ్రహీం, ఉపాధ్యాయులు మొజెస్, సరోజ,రమాదేవి, శ్యాంసుందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా తెలుగు బాష దినోత్సవం

- కవి పండితులకు ఘన సత్కారం
- తెలుగు బాషను బ్రతికించండి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** పరబాష పై మోజు తగ్గించి మాతృబాషను రక్షించాలని మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ నందు నామాజి అన్నారు. శుక్రవారం గిడుగు రాం మూర్తి జన్మదినం సందర్భంగా బాలకేంద్రంలో తెలుగు బాష దినోత్సవాన్ని ఎస్పి బాలు అభిమాన సంఘం ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి నందు నామజీ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ చిన్న నాటి నుండే పిల్లలకు తెలుగు బాషా తోపాటు రామాయణం బారతం భగవద్గీత హనుమాన్ చాలిస పఠనం నేర్పించాలని అన్నారు. అనంతరం కవి పండితులు రామ్మోహన్ రావ్ చిన్నయ్య తోపాటు క్రీడా దినోత్సవం సందర్భంగా అథ్లెటిక్స్ కోచ్ హారికను పూల మాల శాలువ జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి చిన్నారులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి బాలు ఫ్యాన్ రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి సంగ నర్సింహు లు రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్య క్షులు యశ్వంత్ లాండ్గే రామకృష్ణ కళ్యాణి వసంత్ జ్ఞానామృత తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాట సందడితో నిండిన బొంకూరు నెహ్రూ పేట

- లడ్డు పాటలో లోకేష్ గౌడ్ రూ 18,000 రూపాయలకు సొంతం



**మానవపాడు, ఆగస్టు 29 (జనం సాక్షి) :** ఉండవల్లి మండలం.. బొంకూరు గ్రామం లో నెహ్రూ పేటలో వినాయకుడి వద్ద లడ్డూ, టెంకాయ, చెరుకు గడ్డలు, పండ్ల వేలంపాట శుక్రవారం సాయంత్రం భక్తి శ్రద్ధల నడుమ ఉత్సాహంగా జరిగింది. లడ్డూను లోకేష్ గౌడ్ రూ.18,000కి సొంతం చేసుకుని వినాయకుని ఆశీస్సులు అందుకున్నారు. టెంకాయను బీముడు రూ.3,000కి కొనుగోలు చేశారు. చెరుకు గడ్డలను 'ఛత్రపతి శివాజీ యూత్' సభ్యులు రూ.200కి సొంతం చేసుకున్నారు. 20 రూపాయల నోట్లతో వడ్డే వెంకటి రూ.500కి, పండ్లను రాజేష్ బుడ్డ మద్దిలేటి రూ.1,500కి కొనుగోలు చేశారు. వేలంపాటలో గ్రామస్థులు, పోటీ పడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలంపాట ద్వారా వచ్చిన లడ్డూ అమౌంట్ వచ్చే సంవత్సరం ఒక నెల ముందు ఇవ్వాలి మిగతా అమౌంట్ రేపు ఉదయం బాల గణేష్ యూత్ సభ్యులకు అందజేయాలని నిర్వాహకులు తెలిపారు. నిమజ్జనంలో బాల గణేష్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని చాటుకుంటాం

**జోగిపేట ఆగష్టు 29 (జనం సాక్షి) :** ఎల్లవేళలా క్రీడా స్ఫూర్తిని చాటుకుంటామని ఆందోల్ జోగిపేట పురపాలక సంఘం సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. అందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ సూచనల మేరకు శుక్రవారం నాడు కార్యాలయం ఆవరణలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వం తీసుకున్న ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా శారీరక, మానసిక దృఢత్వానికి రోజువారి కార్యకలాపాల్లో ఉదయం లేదా సాయంత్రం వేళల్లో యోగ, కాలినడక, సైక్లింగ్, క్రీడలు ఆడటం తదితర ఆరోగ్యకర అలవాట్లు చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏ రవీందర్ , మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి ప్రదాత, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ గారి సేవలు గుర్తుచేసుకొని ఆ మహనీయునీ క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని వివరించారు. మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ గౌడ్, ఆర్ ఐ నారాయణ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## పేటలో డాగ్ స్కాడ్, బాంబు స్కాడ్ పోలీసు బృందాల తనిఖీలు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నారా యణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు భద్రత చర్యలను మరింత కట్టుదిట్టం చేయడా నికి, ప్రజలు సురక్షితంగా ఉత్సావాలు జరుపుకోవాలనే ఉద్దేశంతో, పట్టణంలోని ప్రార్థన మందిరాల వద్ద, వినాయక మండపాల వద్ద, ప్రధాన చౌరస్తాలలో శుక్రవా రం డాగ్ స్కాడ్, బాంబు స్కోడ్ పోలీసు బృందము తనిఖీలు నిర్వహించడం జరుగుతుం దని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ నారాయణ పేట జిల్లా పరిధిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఈ తని ఖీలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. గణేష్ ఉత్సవాలను ప్రజలు ఆనం దంగా జరుపుకో వాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజల సహకారం తోనే సురక్షితమైన గణేష్ ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించగ లమని ఎస్పీ తెలిపారు.

## పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తాం



### ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**ఉప్పునుంతల జనం సాక్షి :** విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధన చేయడమే టిఎమ్ఎల్ అచ్చంపేట ఎమ్మెల్యే నల్లమల్ల ముద్దుబిడ్డ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో టి ఎం ఎల్ మేళ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినూత్న బోధనా పద్ధతులను ప్రోత్సహించడం విద్యా విషయాలపై విద్యార్థులకు ఆసక్తి కలిగించడం తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడాలి




- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 29(జనం సాక్షి)** గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలచే తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి, మహిళల ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అనంత కన్వెన్షన్ హాల్‌లో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన "ఆకాంక్ష హాట్ – ఎగ్జిబిషన్, సేల్"లో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా గద్వాల్ పట్టు చీరల స్టాల్‌ను పరిశీలించి గద్వాల్ చీరల ప్రాధాన్యతను విస్తృతంగా తెలియజేయడానికి రాబోయే దసరా ఉత్సవాల్లో హైదరాబాద్ శిల్పరామంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలు ప్లాస్టిక్ వినియోగం లేకుండా చెనగ పొట్టుతొ తయారు చేసిన టీ కప్పులు, పేపర్ ప్లేట్లు, పర్యావరణహిత వినాయక విగ్రహాలను పరిశీలించి అభినందించారు. ఈ రంగం అభివృద్ధికి ఇండస్ట్రియల్ పార్క్ లో స్థలం కేటాయిస్తామని, బ్యాంకుల సబ్సిడీ రుణ సౌకర్యాలను కల్పిస్తామని అన్నారు. స్టాల్స్ లో ప్రదర్శించబడిన అన్ని ఉత్పత్తులను పరిశీలించి, అవసరమైన రుణాలను బ్యాంకు లింకేజి ద్వారా అందిస్తామని తెలిపారు. మహిళలు నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసి మార్కెట్‌లో విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఏపీడీ శ్రీనివాస్, గట్టు ఎంపీడీఓ చెన్నయ్య, అన్ని మున్సిపాలిటీల మహిళా సంఘాలు, మెప్మా సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలకు డ్రమ్స్ వితరణ

**భూత్పూర్ ఆగస్టు 29(జనంసాక్షి):** కొత్త మొల్గర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కాంగ్రెస్ నాయకుడు అమీర్ శు క్రవారం డ్రమ్స్ వితరణ చేశారు. గ్రామ పెద్దల సమక్షంలో డ్రమ్స్, ఇతర వస్తువులు వితరణ చేశారు. తాము చదివిన పాఠశాలకు ప్రతీరోజు ప్రార్థనా సమయంలో ఉపయోగపడే విధంగా డ్రమ్స్, ఇతర వస్తువులను అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గ్రామ పెద్దలు ముజీబ్, ఖాజ, వహీద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బి. రాము

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** అఖిల భారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర మొదటి మహాసభలు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో 25,26 ఆగస్టు 2025 తేదీలలో జరిగాయి. ఈ సభలో నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామానికి చెందిన బి రాము తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా నారాయణపేట ప్రాంతంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితాన్ని కూడా అనుభవించారు.



# అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** జిల్లాకు చెందిన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి నారాయణపేట జిల్లాకు పేరు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లాకు చెందిన దాదాపు 75 మంది విద్యార్థులు వివిధ క్రీడా పోటీల లో పాల్గొని జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి వెండి, బంగారు పతకాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివిధ క్రీడలలో జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులు, వారి వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, కోచ్‌ల సన్మాన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతో కఠిన , కఠోర సాధన చేస్తే గాని జాతీయ స్థాయికి వెళ్ళలేమన్నారు. ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ ఇంత మంది విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని ప్రతిభ చాటడం జిల్లాకు గర్వకారణం అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన 52 క్రీడాకారులను కలెక్టర్ శాలువా, మెమెంటో తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీజికల్ డైరెక్టర్లు సాయినాథ్, వెంకటప్ప, అనంతసేన,నరసింహులు రవికుమార్, స్వప్న, సౌమ్య, కోచ్ లు రఘు, శ్రీనివాస్, హారిక, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 29 (జనం సాక్షి)** మహిళల చేతి నైపుణ్యాలతో రూపుదిద్దుకున్న వ్యాపారం అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అనంత కన్వెన్షన్ హాల్ లో నీతి ఆయోగ్-ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాంలో భాగంగా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో "ఆకాంక్ష హాట్ - ఎగ్జిబిషన్, సేల్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్వాల శాసన సభ్యులు మాట్లాడుతూ మహిళల స్వహస్తాలతో రూపొందించిన హ్యాండ్లూమ్ వస్త్రాలు, గద్వాల పట్టు చీరలు,సేంద్రియ ఉత్పత్తులు, పర్యావరణహిత వస్తువులు, చేతిపనుల క్రాఫ్ట్,ఆహార పదార్థాలు అన్నీ విశిష్ట నాణ్యతతో తయారై ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయని అభినం దించారు. మహిళల ప్రతిభ, సృజనాత్మకత ఎంత అద్భుతమైనదో వర్ణించలేనిదని,ఇంత మంచి నైపుణ్యం ఒక్క గద్వాల్‌లోనే పరిమితం కాకుండా మరింత విస్తృతంగా ప్రాచుర్యం పొందాలని సూచించారు. అనంతరం గద్వాల శాసన సభ్యులు వివిధ స్టాళ్లను సందర్శించి, మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. మహిళల కృషిని అభినం దిస్తూ, మహిళలు కేవలం కుటుంబానికే పరిమితం కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా పెద్ద స్థాయిలో తోడ్పడుతున్నారు. వారి కృషి ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.మహిళల వ్యాపార అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,మున్సిపల్ కమిషనర్ జానకి రామ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జి.యం ఇండస్ట్రీస్ రామ లింగేశ్వర్ గౌడ్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి,అన్ని మున్సిపాలిటీల మహిళా సంఘాలు,నాలుగు మున్సిపాలిటీల మెప్మా సిబ్బంది, స్థానిక తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీలో వనపర్తి నెంబర్ వన్ ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో,శ్రీరంగాపూర్ ఆగస్టు 29 జనంసాక్షి** తెలంగాణ రాష్ట్రంలో అప్పుడు, ఇప్పుడు ఎప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి,వనపర్తి, పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని ఆర్టీసీ బస్సుల కొనుగోళ్లలో మహిళల భాగస్వామ్యం, విద్యార్థులకు పాఠశాల దుస్తుల తయారీ, వడ్డీ లేని రుణాలు, మహిళల భాగస్వామ్యంతోనే డీజిల్ బంకులు, రైస్ మిల్లులు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ఉందన్నారు.మహిళలకు 2500 భృతి, పింఛన్లు, అమలు చేసేది ఉందన్నారు. నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, గట్టు యాదవ్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, టైలర్ రవి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి జిల్లా కేంద్రంలో...** కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, వనపర్తి శాసనసభ్యులు పంపిణీ చేశారు. డిసిసిబి జిల్లా అధ్యక్షులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ**

**- ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 29(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ పట్టణం మరియు నాగర్ కర్నూల్ మండలాలకు సంబంధించిన కుటుంబాలకి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధానం. అందుకే, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలను అందించే బాధ్యత అధికారులదే అన్నారు. వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న కర్ణాటక మంత్రి

- ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

**మానవపాడు, ఆగస్టు 29 (జనం సాక్షి)** కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎస్ బోసురాజు వారి సతీమణితో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా లోని శ్రీ శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి స్వాగతం పలికిన ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ మహాలక్ష్మి దంపతులు, అనంతరం వారిరువురు కలిసి శ్రీ జోగులాంబ అమ్మవారి దేవాలయం ప్రత్యేక పూజలు, చండీ హోమాన్నీ నిర్వహించారు. మంత్రికి, సంపత్ కుమార్‌కి దేవాలయ అర్చకులు పూర్ణ కుంబంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డితో కలిసి దేవాలయ విశిష్టత ,అభివృద్ధి తదితర అంశాలు చర్చించారు. వీరు వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మెన్ కుమార్,దేవాలయ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన పల్లి సతీష్ రెడ్డి



**మానవపాడు, ఆగస్టు 29 (జనం సాక్షి)** మానవపాడు మండల పరిధిలోని.. నారాయణపురం గ్రామంలో తెలంగాణ రోడ్డు ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ నారాయణ పురం పల్లి సతీష్ రెడ్డి రెవెన్యూ అధికారులతో కలిసి లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో బిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, యుగంధర్ రెడ్డి,రఫీ, వెంకటస్వామి, పరశురాం, పాల్గొన్న అధికారులు జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ నిరంజన్ రెడ్డి, రాజశేఖర్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి సహకారం..

**ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం స్థలం ఎంపిక చేసుకోండి..**

**ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేయించడం నా బాధ్యత..**

**ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి..**

**జడ్చర్ల, ఆగస్టు 29 (జనంసాక్షి):** జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జడ్చర్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆయన సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాల కీలకమని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పాత్రను సమర్థవంతంగా పోషించాలన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ముఖ్యంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం స్థలం ఎంపిక చేసుకోవాలని, భవన నిర్మాణ బాధ్యత తనదని స్పష్టం చేశారు. అదే విదంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల డబుల్ బెడ్రూంల నిర్మాణాలు పూర్తిచేయిస్తానన్నా రు. సన్మానం అందుకున్న వారిలో జడ్చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉపాధ్యక్షుడు శేఖర్, కోశాధికారి ప్రభాకర్, తాంబూలం శ్రీనివాస్ ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వార్డు కౌన్సిలర్లు, నాయకులు వంశి చారి, సయ్యద్ మీనాజుద్దీన్ పాల్గొన్నారు.



## టార్పాలిన్లు అందజేత



**చిన్న శంకరంపేట ఆగస్టు 29( జనం సాక్షి)**
మండలంలోని శంకరంపేట గ్రామంలో మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలిన హుస్సేనా బేగం ముస్లింకు కంజర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిరుపేద అని తెలుసుకొని ఇల్లు ఉరవకుండా ఉండాలని ఇంటి మీద కప్పడానికి టర్పాలిన్లు కంజర్ల చంద్రశేఖర్ అందించారు. ఈ కార్యక్రమంలో తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళావేదిక నిర్మాణానికి ఆర్థిక సహాయం



**సంగారెడ్డి, ఆగస్టు 29 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని మల్లికార్జున పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో కళావేదిక నిర్మాణం కోసం విజయ ఫౌండేషన్ కీర్తిశేషులు విజయ్ కుమార్ రాజు జ్ఞాపకార్థం సతీమణి సుందర లక్ష్మి రూ. 25 వెలు అందజేశారు. శుక్రవారం ఫౌండేషన్ నిర్వాహకురాలు విజయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్ల సంగమేశ్వర్ కు రూ. 25 వెలు నగదు అందజేశారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ కురుమ, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, మజీ ఉప సర్పంచ్ గడీల విట్టల్ రెడ్డి, మ్యాతారి బాలరాజ్, జాకిర్, పాండు, ఉపాధ్యాయులు అశోక్ కుమార్,రమణ,గుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబాజీపేట పెద్ద చెరువును సందర్శించిన తహసిల్దార్ మాలతి



**చిన్న శంకరంపేట ఆగస్టు 29 (జనం సాక్షి) :**
మండలంలోని అంబాజీపేట పెద్ద చెరువును తహసిల్దార్ మాలతి ఆర్ఐ రాజు ఇరిగేషన్ ఏఈ వాసుదేవరావు కలిసి అంబాజీపేట పెద్ద చెరువును సందర్శించారు. చెరువు అలుగు తూములు సరిగా ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఖాజాపూర్ గ్రామంలో భారీ వర్షాల వలన కూలిన ఇండ్లను పరిశీలించి కూలిపోయిన ఇండ్లలో ఉండవద్దని వర్షాలు తగ్గింతవరకు స్కూల్లో గ్రామ పంచాయతీలో ఉండాలని ఇల్లు కూలిన వాళ్లకు గ్రామస్తులకు తెలియజేశారు.

## ముండ్రాయి గ్రామంలో మెరుపు కుంట బుంగ పూడ్చివేత

**నంగునూరు, ఆగస్టు 29 (జనం సాక్షి)**
ఎగువన కురిసిన వర్షాలకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని ముండ్రాయి గ్రామంలో మెరుపు కుంట చెరువుకు బుంగ పడింది. దీంతో నీరంతా నీరు వృథాగా వెళుతోంది. విషయం తెలుసుకున్న నంగునూరు తహశీల్దార్ సరిత శుక్రవారం మొండి కుంటను పరిశీలించారు. నీటిపారుదల శాఖ ఏఈ రాజు,ఇతర అధికారులతో కలిసి గడ్డకట్టిన సిమెంట్ బస్తాలతో పాటు, ఇసుకను బస్తాల్లో నింపి బుంగను తాత్కాలికంగా పూడ్చి వేశారు. మళ్ళీ బుంగ ఏర్పడకుండా శాశ్వత చర్యలు తీసుకునేందుకు నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. వర్షాల వల్ల మండల పరిధిలోని చెరువులు కుంటలకు నష్టం వాటిల్లితే రెవెన్యూ, ఇదిపారుదల శాఖ అధికారుల దృష్టికి తేవాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ గిర్దావార్ లింగం తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితాలపై వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని నిష్పాక్షికంగా పరిశీలించాలి

### - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 29( జనం సాక్షి)**
ఓటరు జాబితాలపై వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని నిష్పాక్షికంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాలో నిర్వహించబోయే గ్రామ పంచాయతీల రెండవ విడత సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి ఓటు విలువైనదని పేర్కొంటూ, ఓటరు జాబి తాలు సక్రమంగా సిద్ధం కావడం అత్యంత ముఖ్య మని తెలిపారు. ఓటరు జాబితాలపై వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని నిష్పాక్షికంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించుటకు చర్యలు తీసుకొనబడతాయని పేర్కొన్నారు . గ్రామ పంచాయతీల రెండవ విడత ఎన్నికలు విజయ వంతంగా, శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరిగే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకరించాలని అన్నారు .ముఖ్యంగా పోలింగ్ స్టేషన్స్ ,డ్రాఫ్ట్ లిస్ట్ పబ్లికేషన్, అలాగే గ్రామ పంచాయతీస్ డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టరల్ రోల్స్ , వార్డువైస్ ఎలక్టరల్ లిస్టుస్ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఒక కుటుంబంలోని అన్ని ఓట్లు ఒకే వార్డులో పొందుపరచే విధముగా సూచనలు జారీ చేశారు. ప్రచురితమైన ఓటరు జాబితాలలో ఎటువంటి లోపాలు, పొరపాట్లు, అభ్యంతరాలు ఉన్నచో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు తేది 28.08. 2025 నుండి 30.08.2025 వరకు తెలియజే యవలసినదిగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. మండల స్థాయిలో సమస్య పరిష్కారం కానిచో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, సంగారెడ్డి గారికి అప్పీలు చేయ వచ్చును. ఆ అప్పీలు 31.08.2025 న విచారణకు తీసుకొని తుది నిర్ణయం ప్రకటించబడిందని తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**
**చౌటకూర్ బస్తీ దావఖాన ఆకస్మిక తనిఖీ**



**సంగారెడ్డి, ఆగస్టు 29 (జనం సాక్షి)**
జిల్లాలో విస్తారంగా వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన చౌటకూర్ బస్తీ దావాఖాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన చోటాకూర్ లోని బస్తీ దవాఖాన ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల లభ్యత, జ్వర చికిత్స రికార్డులను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. దావఖాన ద్వారా రోగులకు మెరుగైన వైద్య చికిత్స లందించాలని , సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామ పంచాయతీల సిబ్బందితో కలిసి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## వరద సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం



### – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 29 (జనం సాక్షి):**
హవేలీ ఘన్పూర్ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలలో పరిశీలించిన కలెక్టర్ కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం హవెలి ఘనపూర్ మండలంలో పర్యటించారు. పోచమ్మరాల్ సమీపంలో జాతీయ రహదారిపై కొట్టుకుపోయిన బ్రిడ్జి పరిశీలించారు. అర్మీ బృందం చేపట్టిన చర్యలు పరిశీలించారు. మంజీరా పరివాహక గ్రామం సర్ధనలో పర్యటించారు. బూర్గుపల్లిలో రోడ్డు కొట్టుకుపోగా తాత్కాలిక చర్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తుల కాలంలో ప్రజలకు అండగా జిల్లా యంత్రాంగం రక్షణగా ఉంటుందని. ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేసిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ సింధు రేణుక, డిఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

### - డాక్టర్ సాయి సింధు

**చిన్న శంకరం పేట ఆగస్ట్ 29 (జనం సాక్షి)**
మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా నీరు నిలిచి నీటిపై దోమలు ఉండే అవకాశం ఉండవచ్చా అని అంటు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి సింధు అన్నారు. జ్వరం వస్తే వెంటనే రోగ నిర్ధారణ చేయించుకోవాలని మండల ప్రజలకు తెలియజేశారు.

## పలు కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ

**- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోగుల రాజు**

**చిన్న శంకరంపేట ఆగస్టు29 (జనం సాక్షి)**
మండలంలోని శంకరంపేట గ్రామంలో గత మూడు నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన ప్రజలను ఇండ్లు కూలిపోయిన పంటలు నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోగుల రాజు అన్నారు. చిన్న శంకరంపేట గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోగుల రాజు ఆధ్వర్యంలో వాళ్ళ కుటుంబాలకు బియ్యం నిత్యవసర వస్తువు లు కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంజుల, ఆకుల రాజు, మేడి శీను, మల్ల దేవరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**కొల్చారం, జనం సాక్షి :** భారీ వర్షం కారణంగా దెబ్బతిన్న పంట పొలాలకు ప్రభుత్వం ఎకరాకు రూ .25 వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కొల్చారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మొదటగా రంగంపేటలోని మదనానంద సరస్వతి ఆశ్రమంలో గురు పాదుకలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామిని దర్శించుకున్నారు. అనంతరం గత రెండు రోజుల క్రితం మంజీరా నదిలో గల్లంతైన తుక్కాపూర్ గ్రామానికి చెందిన టేక్మాల్ ప్రమీల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రమీల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ప్రమీల మంజీరా లో గల్లంతై 48 గంటలు కాలం పూర్తయినప్పటికీ ఇంకా సరైన గాలింపు చర్యలు చేపట్టకపోవడం ప్రభుత్వ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం ను సూచిస్తుంది అన్నారు. వెంటనే ప్రమీల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టి ఆమె కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా సునీత రెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గండిపడిన సంగాయిపేట పెద్ద తుమ్మును స్థానిక తహసిల్దార్ శ్రీనివాస చారి ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భం గా తుక్కాపూర్‌లో పరిస్థితి సంగాయపేట పెద్ద చెరువు తూము పరిస్థితి పై ఫోన్లో కలెక్టర్ తో మాట్లాడి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్కు కోరారు. అనంతరం భారీ వర్షాలకు గండిపడిన వరిగుంతం కొల్చారం ప్రధాన రోడ్డులోని లో లెవెల్ కాజ్వేను ఎమ్మెల్యే పరిశీలించారు. కాజవే స్థానంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదన సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ పంచాయతీరాజ్ అధికారులను ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు అరిగే రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యం గారి మేఘమాల సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, యువజన విభాగం జిల్లా నాయకులు రవితేజ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ నరేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు ,ఏడుపాయల మాజీ డైరెక్టర్లు యాదయ్య, యాద గౌడ్, గౌరీ శంకర్, బాగా రెడ్డి, మాజీ సర్పంచులు కరెంట్ రాజా గౌడ్, సత్యనారాయణ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, వేమారెడ్డి, పద్మయ్య, ఎల్లేశం, మాజీ ఎంపీటీసీ సభ్యులు యోహాన్, సిద్ధి రాములు, పుర్రె ప్రభాకర్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చేతుల మీదుగా టా ర్పాలిన్ అందజేత

**చిన్న శంకరంపేట ఆగస్టు 29(జనం సాక్షి)**
మండలంలోని. ఖాజాపూర్ గ్రామంలో మహమ్మద్ పెద్ద అక్బర్ ఆధ్వర్యంలో రెండు రోజుల నుండి భారీగా కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధితులకు టా ర్పోలిన్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు. పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ ఆర్టీసీ బస్టాండ్‌లోని సమస్యలను పరిష్కరిస్తాం



- సంగారెడ్డి ఆర్ఎం విజయభాస్కర్

**న్యాల్ కల్, ఆగస్టు 29 (జనం సాక్షి) :** న్యాల్ కల్ లోని ఆర్టీసీ బస్టాండ్‌లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు సంగారెడ్డి ఆర్టీసీ రీజినల్ మేనేజర్ (ఆర్ఎం) విజయ భాస్కర్ స్పష్టం చేశారు. శుక్రవారం నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశంతో కలిసి స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేశారు. బస్టాండ్, బస్టాండు ఆవరణలో నెలకొన్న పలు సమస్యలను నేరుగా డిఎంతో కలిసి సమీక్షించారు. ఆర్టీసీ డీఈతో వెంటనే సమీక్షించి అసంపూర్తిగా మిగిలిన మరుగుదొడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మరుగుదొడ్ల నిర్వహణ కోసం అవసరమైన నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నట్లు స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి ఆర్ఎంకు భరోసా ఇచ్చారు. ఆర్టీసీ బస్టాండు పునర్నిర్మాణం కోసం ఇటీవల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు, మంత్రి, ఎంపి సానుకూలంగా స్పందించారని సహకార సంఘం చైర్మన్ వివరించారు. నూతన భవన నిర్మాణం కోసం అవసరమైన నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఆర్ఎంకు తెలిపారు.

## బాలికల వసతి గృహాల్లో సమస్యల పరిష్కారానికి చొరవ

- జిల్లా కార్మిక శాఖాధికారి కే.రవీందర్ రెడ్డి

**న్యాల్ కల్, ఆగస్టు 29 (జనం సాక్షి) :**
న్యాల్ కల్ లోని శ్రీ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల, బీసీ బాలికల వసితి గృహంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కార్మిక శాఖాధికారి, న్యాల్ కల్ మండల ప్రత్యేకాధికారి కే.రవీందర్ రెడ్డి అన్నారు. కలెక్టర్ ఆదేశం మేరకు శుక్రవారం స్థానిక కస్తూర్బా గాంధీ, బీసీ వసతి గృహం కేంద్రాలను తనిఖీ చేశారు. వసతి గృహాల్లోని తరగతి గదులు, శౌచాలాయాలు, వంటగదులు, వంట సామాగ్రి నిలువ చేసే గదులు, పారిశు ద్యాన్ని పరిశీలించారు. వసతి గృహాల్లో నెలకొన్న పలు సమస్యలను వసతి గృహాల నిర్వహకులు ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకువచ్చారు. మినరల్ వాటర్, విద్యార్థినీలు కూర్చోవడానికి బెంచీల ఏర్పాటు, తలుపులు, కిటికీలకు మరమ్మత్తులు, బోరుబావిని ఏర్పాటు చేయాలని, కనీసం మట్టి రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సానుకూలంగా స్పందించిన ప్రత్యేక అధికారి వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను నేరుగా జిల్లా కలెక్టర్ కు నివేదికను పంపనట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గూడెం శ్రీనివాస్, ఎంఈఓ మారుతి రాథోడ్, సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, పీఆర్ ఏఈ మహేష్, వసతి గృహాల ప్రత్యేకాధికారులు ఉన్నారు.





## యూరియా కోసం రైతులు బారులు

**చిన్నశంకరంపేట ఆగస్టు 29( జనం సాక్షి)**
రైతులు యూరియా ఉదయం నుండి లైన్‌లో నిల్చున్న సంఘటన చిన్న శంకరంపేట మండలంలోని గవ్వల పల్లి రైతు వేదిక వద్ద ఈ సంఘటన. పోలీసుల సహాయంతో రైతులకు టోకెన్లు ఇచ్చారు. గవ్వలపల్లికి యూరియా లారీ వచ్చిందని తెలుసుకొని రైతులు ఉదయం నుండే రైతు వేదిక వద్దకు పెద్ద ఎత్తున వచ్చి బారులు తీరారు. రైతులు తమ పాసుబుక్కులను రాళ్లు చెప్పులు క్యూ లైన్‌లో పెట్టారు. 750 బస్తాలు యూరియా వచ్చింది. రైతు వేదికలో వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ పాసు బుక్కు ఒక్కరికి ఒక బస్తా టోకెన్ ఇవ్వగా రైతులు సరిపోయే యూరియా ఎందుకు తెప్పించ లేదన్నారు యూరియాను సకాలంలో రైతులకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా చూడాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని యూరియా అందుబాటులో ఉందన్నారు. త్వరలోనే యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన



**నాగలిగిద్ద ఆగస్టు 29 (జనం సాక్షి)**
నాగల్ గిద్ద మండలం లోని ఔదత్ పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలను సహాయం అందిస్తున్న సందర్భంగా శుక్రవారం రోజు ఔదత్ పూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కవిత భర్త జాదవ్ బిక్కు నాయక్ తో మాట్లాడుతూ ఇండ్లను తొందరగా నిర్మించుకోవాలని ఇండ్ల నిర్మాణాన్ని బట్టి బిల్లును మీ ఖాతాలలో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే లబ్ధిదారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నర్సింగ్ రావు పాటిల్ మాజీ సర్పంచ్, సంతోష్,రహీమ్,పండరి, హన్మంతు మరియు ఇందిరమ్మల లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయాలి : బిజెపి



**తూప్రాన్ ఆగస్టు 29 (జనం సాక్షి):**
గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, జిల్లా రథ సారథి భైరి శంకర్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగరి జానకిరామ్ గౌడ్, మండల అధ్యక్షుడు పిట్ల పోషయ , ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని శు క్రవారం ఆర్డిఓ జయచంద్ర కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జానకిరామ్ గౌడ్ వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, రైతుల రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ రెండువేల నుండి నాలుగు వేలకు పెంచునకు గాని వికలాంగుల పింఛన్లు, మహిళలకు ఇరవై ఐదు వందలు భృద్ధి ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు నిర్వహణలో అవకతవకలు జరుగకుండా అర్హులకు మాత్రమే లబ్ది పొందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తాటి విట్టల్ స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ యాదగిరి మాజీ మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్,కిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి,మున్సిపల్ జనరల్ సెక్రెటరీ పోతరాజు శరత్,మండల ఉపాధ్యక్షుడు రాజుమండల జనరల్ సెక్రెటరీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## తొందరలోనే పోలీసు పెట్రోల్ బంక్ అందుబాటులోకి తేవాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్, ఆగస్టు 29 (జనంసాక్షి)**
వనపర్తి మండలం రాజపేట గ్రామ శివారులో గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల పక్కన నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ పెట్రోల్ బంక్ నిర్మాణం పనులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు. నిర్మాణం పనుల్లో రాజీపడొద్దని నాణ్యతగా ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వినియోగదారుల అభీష్టం మేరకు నాణ్యతతో కూడిన ఇంధనం సరఫరా జరుగుతుందని ఇందుకు సంబంధించిన పోలీసుశాఖ పర్యవేక్షణ నిరంతరం ఉంటుందని ఎస్పీ గారు అన్నారు. నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తిచేసి పెట్రోల్ పంపు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి,రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్,సైట్ ఇంజనీర్. నరేష్, ఏఆర్ఎస్సై, నాగరాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊరు వాడల పూజలు అందుకుంటున్న గణనాథుడు

**- పలు మండపాల వద్ద అన్న ప్రసాదం**



**రాయికోడు, ఆగస్టు 29 (జనం సాక్షి) :** మండలంలోని ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద గణనాథుడు ప్రతిరోజు పూజలు అందుకుంటున్నాడు. నిర్వాహకులు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలో మొత్తం 75 వినాయకులను ఏర్పాటు చేసినట్లు ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు. రాయికోడ్ చౌరస్తా లోని హనుమాన్ మందిర్, రాయికోడ్ లోని బొంగుండేశ్వర విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద నిర్వాహకులు అన్నప్రసాదం కొనసాగించారు. పలు గ్రామాలలోని వినాయక మండపాల వద్ద భజన కీర్తనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ప్రజలందరూ శాంతియుతంగా భక్తి శ్రేద్దలతో వినాయక నవరాత్రి మహోత్సవాలను నిర్వహించుకోవాలని అదేవిధంగా శాంతియుతంగా నిమజ్జనం జరుపుకోవాలని ఎస్సై తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**- గేదెల షెడ్డు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్**

**శివ్వంపేట, ఆగస్టు 29 జనంసాక్షి:** ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం చేయడమే తన లక్ష్యమని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా పేర్కొన్నారు. మండల పరిధిలోని బిజిలిపూర్ గ్రామానికి చెందిన మొండి నర్సింలు కు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తాల సహకారంతో బాధితుడికి 51 వేల రూపాయలు సీఎం సహాయనిధి ప్రభుత్వం నుంచి మంజూరు కాగా, ఆ చెక్కును శుక్రవారం బాధిత కుటుంబానికి మాజీ జడ్పీటీసీ అందజేశారు. అలాగే మండల పరిధిలోని బోజ్యతండా గ్రామ పంచాయతీ మాల్యా తండాకు చెందిన భానోత్ పాండు గేదెల షెడ్డు ప్రమాదవశాత్తు ఇటీవల కాలిపోయి రెండు గేదెలు, ఐదు దూడలు మృతి చెందడంతో పాటు గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. నష్టపోయిన బాధితుడు బానోత్ పాండు కు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా తన సొంత నిధుల నుంచి శుక్రవారం 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య, తాజా మాజీ సర్పంచ్ బానోత్ రాజు, కట్రాజ్ మోహన్, బాలరాజ్, బాల పరమేష్, ఫాజిల్ దొడ్ల అశోక్ , తదితరులు పాల్గొన్నారు.



# యువత మంచినడవడికతో సమాజానికి మేలు చేయాలి

**- సాంప్రదాయ బద్ధంగా గణేష్ నిమజ్జనం చేస్తున్న యువతను అభినందించిన జిల్లా ఎస్పీరావుల గిరిధర్**



**వనపర్తి బ్యూరో ఆగస్టు 29 జనంసాక్షి**
రానున్న కాలమంతా యువకులదేనని యువకులు సంస్కారవంతంగా, బాధ్యతాయుతంగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.శుక్రవారం సాయంత్రం రాజీవ్ చౌరస్తాలో వినాయక నిమజ్జనం శోభాయాత్రను ఎటువంటి శబ్ద కాలుష్యం లేకుండా డీజేలు వినియోగించకుండ మంగళ వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో శోభాయాత్రను నిర్వహిస్తున్న యువతను గమనించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సంతోషం వ్యక్తం చేస్తూ గణనాథునికి కొబ్బరికాయ సమర్పించి శోభయాత్రలో పాల్గొన్న యువతను శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇక ముందు జరిగే వినాయక చవితి ఉత్సవాలలో, నిమజ్జన కార్యక్రమాలో కూడా డిజె లాంటివి మ్యూజిక్ నివారించి సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు ,చెక్కభజన,కోలాటం వంటి కళలను ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత చేపట్టాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు వ్యక్తిగత అభివృద్ధి పెంపొందించుకుంటూ సమాజ సేవలో పాల్పంచుకోవాలని సూచించారు. అదేవిధంగా గణేష్ నిమజ్జనంలో శబ్ద కాలుష్యంతో పాటు ఇతరుల పనులకు ఆరోగ్యానికి ఇబ్బంది కలిగించే ఇలాంటి పరికరాలను సౌండ్ సిస్టమ్ ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేశారు.

# కనీస వేతనం రూ.26 వేలు పెంచాలి

**సిఐటియు ఆందోళన**



**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 29 (జనం సాక్షి)**
పెరిగిన ధరలకు అనుగుణంగా కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ. 26,000/- పెంచాలని సిఐటియు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ గేట్లు ఎక్కి ఆందోళన చేశారు. అధికారులు బయటికి రావాలని కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలపై స్పందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. కలెక్టరేట్ ఏవో,కార్మిక శాఖ ఏఎల్ఓ అధికారులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని కార్మికుల కనీస వేతనాలు మాత్రం పెరగడం లేదని అన్నారు. ధరలు మాత్రం పెంచి కార్మికుల కనీస వేతనాలు పెంచరా.. అని ప్రభుత్వాలను ప్రశ్నించారు.. శ్రమటొడ్చి సంపద సృష్టిస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదని ప్రభుత్వాలకు హెచ్చరించారు.. 2011లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడకంటే ముందు కనీస వేతనాలను సవరించారని, 15 సంవత్సరాలు అయినా కనీస వేతనాలను సవరించక పోవడం దారుణమని అన్నారు. ఈ కాలంలో నిత్యవసర సరుకులు ధరలు 200 శాతం పైగా పెరిగినాయని కనీస వేతనాలు మాత్రం పెరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. పాండురంగ రెడ్డి, పి. బాగారెడ్డి, వి ప్రవీణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు బి నాగేశ్వరరావు ఎం యాదగిరి, విద్యాసాగర్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ నాయకులు మల్లారెడ్డి మహేష్ వెంకటేష్ శంకర్ సత్తిబాబు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ**



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 29 (జనం సాక్షి):**
అకాల వర్షాలతో నష్టపోయిన ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ అన్నారు. శుక్రవారం నాడు మెదక్, కామారెడ్డి జిల్లాలో అకాల వర్షాలతో నష్టపోయిన గ్రామాలను, పోచారం ప్రాజెక్టు ను సిపిఎం బృందం పర్యటన చేసింది. అనంతరం కేవల్ కిషన్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జాన్ వేస్లీ మాట్లాడుతూ పోచారం ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని, ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని తెలిసిన ఎందుకు ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. 108 ఏండ్ల చరిత్ర కలిగిన ప్రాజెక్టు కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం కు లేదా అని ప్రశ్నించారు. 10,500 ఎకరాలు సాగు నీరు అందిస్తుందని, ప్రాజెక్టు కు ప్రమాదం జరిగితే 14 గ్రామాలు మునిగిపోతయని అన్నారు. రోడ్డులు తెగిపోవడం వలన జిల్లా కేంద్రంతో 60-70 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయినయని, వరదల్లో ఇద్దరు కొట్టుకుపోయారని అన్నారు. జిల్లాలో 12 బస్తీలు, 8 గ్రామాలు నీటమునిగయని అన్నారు. దుప్పింగ్ తాండ నీటమునిగిన జిల్లా యంత్రాంగం సరిగా స్పందించలేదని అన్నారు. జిల్లాలో 107 చోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడిందని అన్నారు. విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రామాయంపేట బాలికల హాస్టల్, మెదక్ పట్టణంలోని పాలి టెక్నికల్, జూనియర్ కళాశాల నీళ్లలో ఉంటే జిల్లా కలెక్టర్ ఎందుకు పర్యటన చేయలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.5 లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగిందని అన్నారు. పంట నష్టం పై కేంద్రం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారులు తెగిపోతే కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు.ఇండ్లలోకి నీళ్లు రావడం వలన ప్రతి కుటుంబం సుమారు 15 లక్షల వరకు ఆస్థి నష్టం జరిగిందని అన్నారు. ముంపు గ్రామాల ప్రజలకుఆహారం,మంచి నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని అన్నారు. రాష్ట్రానికి అవసరం అయిన యూరియాను తీసుకురావడంలో బీజేపీ కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు విఫలం చెందినరాని అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలు బీజేపీ ఎంపీ లకు పట్టదా అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి జి నరసింహ రావు, యం అడివయ్య, వెంకట్రాములు, మెదక్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ, కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్ర శేఖర్, మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం, కె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోతకు గురైన కాలువలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**మెదక్, ఆగస్టు 29 (జనం సాక్షి):** జిల్లాలోని రామాయంపేట మండలంలోని కట్రియల్ నుండి పర్వతపూర్, కిషన్ తండా గ్రామాలకు వెళ్లే దారి అకాల వర్షాలకు పూర్తిగా ధ్వంసమైన రోడ్డును,పుష్పలవాగు బ్రిడ్జిను,కోతకు గురైన కాల్వలను, నీట మునిగిన పంట పొలాలను పార్టీ నాయకులతో కలసి మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం క్యాట్రియల్ గ్రామంలో దగ్ధమైన పూరి గుడిసెను, తెగిన చెరువు కట్టను, అలుగును పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షానికి దెబ్బతిన్న రోడ్లను,కోతకు గురైన కాల్వలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున పర్వతాపూర్ కిషన్ తండా రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాని అన్నారు.వరదల కారణంగా రోడ్లు ధ్వంసం కావడమే కాకుండా తాండ నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొందన్నారు. రెండు రోజులుగా ప్రజలకు విద్యుత్ త్రాగునీరు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. మాజీ ఎమ్మెల్యే వెంట రామాయంపేట పిఏసిఎస్ చైర్మన్ బాదే. చంద్రం,మాజీ సర్పంచ్ లు మైలారం. శ్యామ్, సుభాష్ రాథోడ్, స్వామి, నాయకులు శ్రీశైలం రెడ్డి, ఉమామహేశ్వర్, సుభాష్, కిషన్, ఈశ్వర్,శంకర్, విజయ్ ,రాజు, బిక్షపతి, సత్యపాల్, ప్రభాకర్, కుమార్,మాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నీటిలో మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి : సిపిఐ



**మల్దకల్ ఆగస్టు 29(జనంసాక్షి)**
మల్దకల్ మండలం పరిధిలోఎల్కూర్ గ్రామ శివారులో 560 సర్వే నంబర్లో కాలువలు తవ్వినప్పటి నుంచి అక్కడి స్థానిక రైతులు 10ఏళ్ల పైబడి పంటలో నీరు నిలవడం వల్ల నష్టపోతునే ఉన్నారని, రైతులు వరి చేను వేసిన పొలంలో నీళ్లు ఆగకుండా చేయాలని కోరుతూ ఆ రైతు పొలంలో పెద్ద కాలువ ఏర్పాటు చేయడంతో పాతకాలం లెక్కన పోయే నీళ్లకు అడ్డుగా ఏర్పడిందని,నేటి పెద్ద కాలువ కాబట్టి దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు 560 సర్వే నెంబర్లో నీళ్లు ఆగకుండా ప్రస్తుతం ఉన్న కాల్వకు అడ్డంగా డ్రైనేజీ కాలువల డ్రైనేజీ బ్రిడ్జ్ లాగా ఏర్పాటు చేసి ఆ రైతుల పొలంలో నీరు ఆగకుండా పాతకాలం పద్ధతి లో నీరు పోయే విధంగా వెంటనే కాలువను ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ మల్దకల్ మండల కార్యదర్శి గుంటన్నగారి రంగన్న డిమాండ్ చేస్తున్నారు.నీటిలో మునిగిన పంటకు పంటలకు నష్ట పరిహారం వెంటనే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు ఎద్దుల బజారన్న, ఎద్దుల గోవిందు,జయన్న, శీను,పెద్ద మద్దిలేటి, నారాయణ,ఆంజనేయులు తదితర రైతులు తమ ఆవేదన ను ప్రభుత్వానికి, ప్రభుత్వ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులకు, రైతుల తెలియజేశారు.





# మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

**సదాశివపేట ఆగస్టు 29(జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపాలిటీకి నూతన కమిషనర్‌గా నియమించబడిన శివాజీని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీలోని కమిషనర్ ఛాంబర్ లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మర్యాదపూర్వకంగా కలిసి కమిషనర్ శివాజీకి బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, వాజీద్, లాజర్,నితిన్, దిలీప్,నరేష్, నవీన్,రాహుల్,సుమన్,నందు,శశి, యూసఫ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భవిత కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు





**సదాశివపేట ఆగస్టు 29(జనం సాక్షి)**
పట్టణంలోని భవిత కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన భారత దేశంలో అన్ని భాషలలో తెలుగు భాష గొప్పతనం గురించి వివరించారు. ఈ తెలుగు భాష దినోత్సవం 1966 నుండి నిర్వహించడం జరుగుతుంది దానిని పురస్కరించుకొని శుక్రవారం భవితా కళాశాల లో 60వ తెలుగు దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది .కళాశాలలో తెలుగు అధ్యాపకురాలు ఉమారాణిని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు , డైరెక్టర్లు మధుకర్ రెడ్డి ,రాజు ,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాయన్ పల్లి ప్రాజెక్టును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

**రాయిన్పల్లి పంపింగ్ ఛానల్ ను పునరుద్ధరించాలి**
**2వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలి**
**విపత్తులో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి**
**జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**

**మెదక్, ఆగస్టు 29 (జనం సాక్షి):**
మెదక్ మండలంలోని రాయన్ పల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్రెడ్డి పరిశీలించారు. ఈ సందర్బంగా మాట్లాడుతు.. రాయన్ పల్లి ప్రాజెక్ట్ దిగువన 2000 ఎకరాల్లో పంట పొలాలకు నీటిని అందిస్తున్నదాని అన్నారు. ప్రాజెక్ట్ సంబంధించిన పుష్పల వాగు పైన నిర్మించిన దోనే పంపింగ్ ఛానల్ నీళ్ల సరఫరా కెనాల్ కు పంపింగ్ చేసేది ఈ దోనే. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద ఉధృతికి దిమ్మెలు దోనే కొట్టుకపోయిది అన్నారు. దీని వల్లనా 2000 ఎకరాలకు నీళ్లు అందించే వసతి పోయిది.కాబ్బటి 7 గ్రామాలకు సంబదించిన పంట పొలాలకు నీటి సౌకర్యం కలిగే వసతి కూడా లేకుండా పొయ్యింది అన్నారు. దీని వల్లనా రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురువుతాయి. ప్రభుత్వం వెంటనే ఈ దోనే పనులను పునరుద్దరించాలి. కెనాల్ ఛానల్ పనులను యుద్ధప్రాతి పదికన పనులను నిర్మించి రైతులకు ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇలాంటి విపత్తు పరిస్థితులలో ప్రభుత్వం ఈ దోనే నిర్మాణ పనులను వెంటనే చెపట్టాలని పేర్కొన్నారు.వీరితోపాటు జడ్పీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, నాయకులు కిష్టయ్య ,రవీందర్ తదితరులు ఉన్నారు.

# క్యారమ్స్‌లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మంగలి నీలకంఠ



**- అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్**

**పటాన్చెరు ఆగస్టు 29 (జనం సాక్షి) :** పటాన్చెరు పట్టణానికి చెందిన విద్యార్థి మంగలి నీలకంఠ క్యారమ్స్ క్రీడలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలో గల సాయి పబ్లిక్ స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న నీలకంఠ ఇటీవల హైదరాబాదులోని హబ్సిగూడ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిఐసిఎస్ఇ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ 2025 రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో క్యారమ్స్ అండర్ 17 విభాగంలో నీలకంఠ ప్రథమ స్థానం సాధించారని కోచ్ రమేష్ తెలిపారు. త్వరలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీల్లో నీలకంఠ తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

**నీలకంఠను అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్..**
జాతీయస్థాయి క్రీడా పోటీలకు పటాన్చెరు పట్టణానికి చెందిన నీలకంఠ ఎంపిక కావడం సంతోషకరంగా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో జరిగే పోటీలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్రీడాకారుడు నీలకంఠతో పాటు అతని తండ్రి మంగలి వినోద్, కోచ్ రమేష్ లను ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు. మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్, హరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం










**సంగారెడ్డి, ఆగస్టు 29( జనం సాక్షి)**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్, ప్రధానోపాధ్యాయురాలు అరుణ రెడ్డి మాట్లాడుతూ.. గిడుగు వెంకట రామమూర్తి , మేజర్ ధ్యాన్ చంద్ ఇరువురి జయంతైన 29 ఆగస్టును పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడ దినోత్సవం రెండింటిని ఒకేసారి , ఒకే వేదికపై జరపడం గొప్ప విశేషం అన్నారు. ముందుగా గిడుగు వెంకట రామమూర్తి మరియు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలతో అలంకరి ంచి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు భాషలోని మాధుర్యాన్ని ,ప్రాధాన్య తను గూర్చి తెలియజేస్తూ , విద్యార్థులు డ్యాన్స్ ల రూపంలో పదిమందికి అర్థమయ్యే విధంగా కళ్ళకు కట్టినట్లు చూపించారు. వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాలైన ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం చేత బహుమతి ప్రధానం చేయించారు .ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీస్ అధినేత సొలోమోన్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ గౌరవ అధ్యక్షులు జయ బాల రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కిశెట్టి పాల్గొన్నారు.

### విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లో పాల్గొనాలి

**కల్వకుర్తి ఆగస్ట్ 29 (జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఎం జూనియర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన చందు జన్మదినాన్ని పురస్కరించుకొని కబడ్డీ రన్నింగ్ మ్యూజికల్ చైర్ గేమ్స్ నిర్వహించారు. ఈ సంధర్భంగా కళాశాల కరస్పాండెంట్ రాజేందర్ మాట్లాడుతూ క్రీడలవల్లనే విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం పెరుగుతుందని విద్యార్థినీ విద్యార్థులు క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని అన్నారు. ప్రిన్సిపల్ సదానందం గౌడు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ గొప్ప హాకీ క్రీడాకారుడు ద్యాన్ చంద్ అని ఒలింపిక్స్ హాకీ విభాగంలో భారత్‌కు గోల్డ్ మెడల్ అందించిన గొప్ప క్రీడాకారుడు ద్యాన్ చంద్ అని వారి జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం జరుపుతున్నారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. అనంతరం సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ నవీన్ కుమార్‌ని కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, లెక్చరర్స్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వివిధ ఆటల పోటిల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల అధ్యాపకులు యాదయ్య, బాలరాజ్, రామకృష్ణ, శ్రీనివాస్, ఉమేష్, శ్రీశైలం ,ఇదమయ్య, హుస్సేన్,భాగ్యలక్ష్మి శరత్, వెంకటయ్య మొదలగు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా జాతీయ క్రీడల దినోత్సవం

**మక్తల్, ఆగస్టు 29 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతి, జాతీయ క్రీడాల దినోత్సవ సందర్భంగా జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో బాలబాలికలకు సైక్లింగ్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక తాసిల్దార్ సతీష్ కుమార్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరము అంబేద్కర్ చౌరస్తాలో క్రీడల ప్రతిజ్ఞను బి.గోపాలం చేయించారు. రాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిల్ పోటీలలో బంగారు పథకం సాధించిన అనూషను, బి.గోపాలమును కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, కోళ్ల వెంకటేష్, గణేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. ధ్యాన్చంద్ ఒలంపిక్ క్రీడలలో భారతదేశానికి 1928, 1934, 1936 మూడు సార్లు భారతదేశానికి బంగారు పథకాలు అందించిన గొప్ప క్రీడాకారులు అని అన్నారు. ఆయనను బాలబాలికలు ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని తెలిపారు. బాలబాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల వైపు మళ్ళించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రహీం పటేల్, బోయ వెంకటేష్, శ్యామ్, డి. రాము, రామలింగం, శ్రీనివాసులు, ఆంజనేయులు, పిడి,పిఈటిలు విష్ణువర్ధన్ రెడ్డి బీ.రూప, మీనా కుమారి, శ్రీవాణి, బి. పుష్ప, స్వరూప, సౌవ్య, అబ్రేష్, మంజుల, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

### హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

**మక్తల్, ఆగస్టు 29 (జనంసాక్షి)**

హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని, క్రీడల్లో అత్యున్నత స్థాయిలో రాణించేలా కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. మఖ్తల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, ఫయాజ్, కట్టా వెంకటేష్, మందుల నరేందర్, బోయ వెంకటేష్, ఓబులేష్, అస్మొద్దీన్, కల్లూరి గోవర్దన్, బ్యాగరి సురేష్, తిరుమలాపూర్ నరసింహ అఫ్రోజ్, ఆనంపల్లి రమేష్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మల్దకల్ హైస్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవం

**మల్దకల్ ఆగస్టు 29 (జనంసాక్షి)**

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భముగా శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ సుహాసిని ఆధ్వర్యంలో కబడ్డీ,కోకో వాలీబాల్ మొదలగు ఆటల పోటీలు ఆడించారు.ఈ సమావేశములో విద్యార్థులు ధ్యానచంద్ జీవిత చరిత్ర గురించి,ఆటల వల్ల కలిగే లాభాల గురించి ఉపన్యాసం చేశారు.ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల వల్ల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందుతారని, క్రమశిక్షణ పరస్పర సహకారం,క్రీడా స్ఫూర్తి ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థినులు చేసిన చక్కటి పిరమిడ్ లు అందరిని ఆకట్టున్నాయి.మల్దకల్ పాఠశాలలో విద్యనభ్యసించి జిల్లా, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొన్న పూర్వ విద్యార్థులైన. నందిని, నరసిం హలను శాలువ పూలమాలలతో సత్కరించారు. ఆటలలో పాల్గొని విజేతలైనా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమ ంలో సుహాసిని, రాజేశ్వర్వరెడ్డి, కేఏ జ్యోతి, రమణమ్మ ,సుజాత, మణెమ్మ, గీత లోకేశ్వరి, పద్మ,మంజుల బాయి,కేఎస్ మల్లిక, బలరాం,అమీర్ పాషా,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## పుస్తకాలతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే

హాజరై హాకీ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భముగా పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు మాట్లాడుతూ అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలని, విద్యార్థులకు పుస్తకాలతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరం అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పు రావాలని, విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులు, రంగాలు ఎంచుకునే స్వేచ్ఛ కల్పించాలని సూచించారు. సౌండ్ మైండ్,ఇన్ సౌండ్ బాడీ అని ప్రాచీన తత్వవేత్తలు చెప్పిన వాక్యం ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను వారి ప్రతిభ ప్రకారం సరైన రంగాలలో రాణించేలా దారి చూపాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ నేషనల్ స్పోర్ట్స్ డే ఉద్దేశం ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. క్రమశిక్షణ, మానసిక ఎదుగుదల, స్పోర్ట్స్ స్పిరిట్ అభివృద్ధికి, క్రీడలు బలమైన పునాది వేస్తాయని వివరించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. సానుకూల దృక్పథం విద్యా విజయానికి మూలాధారమని వివరించారు. అభ్యాసం, ఉద్యోగం, క్రీడలు అన్ని రంగాల్లో ఆడపిల్లలు సమాన అవకాశాలు పొందాలి అని పిలుపునిచ్చారు. కేల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి స్టేడియం అభివృద్ధికి ఎంపీ సహకారంతో దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో పీఈటీలు, హెచ్ఎంలు సమన్వయంతో క్రీడా సామగ్రిని సద్వినియోగం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి ఖాసీం భేగ్ , ఒలింపిక్స్ అసోసియేషన్ సెక్రటరీ చంద్ర శేఖర్, బాక్సింగ్ అసిస్టెంట్- హనుమంత్ గౌడ్, వాలీబాల్ అసిస్టెంట్ కృష్ణ, మచ్చేందర్, ఖో-ఖో-హరికృష్ణ, హాకీ ,రాహుల్, సాయి కుమార్, టేక్వాండో-వాసు, కరాటే-వాసు, టీజీ పేట-సుభాష్, పేట టీఎస్- గౌసుద్దీన్, రగ్బీ-కిష్టయ్య, ఉపాధ్యాయులు, పి ఈ టి లు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

**కలెక్టర్ విజేంద్ర బోయి**




**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 29(జనం సాక్షి):**

కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఫెర్టిలైజర్ డీలర్స్,వ్యవసాయ శాఖ ఏ.డి.లు, మండల వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ విజేంద్ర బోయి రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు యూరియా అందించడంలో ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగడానికి వీల్లుండరాద న్నారు. ఎం.ఆర్.పి. ధరలకే యూరియాను అమ్మాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని డీలర్స్ కు సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, డీలర్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.